# ఐఐటీ భువనేశ్వర్‌కు 17వ స్థానం

- సమగ్రాభివృద్ధిలో 46వ స్థానం కైవసం
- ఆనందంలో ఐఐటీ సిబ్బంది




ర్యాంకుల జాబితాను విడుదల చేస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

భువనేశ్వర్: ఇంజినీరింగ్ సంస్థల జాతీయ ర్యాంకింగ్ జాబితాను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సోమవారం వెల్లడించారు. స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ(ఐఐటీ) గతేడాది కన్నా మెరుగైన ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ సంస్థల్లో 17వ అత్యుత్తమైన సాంకేతిక సంస్థగా ఐఐటీ,భువనేశ్వర్ స్థానం దక్కించుకోగా, పలు రంగాల సమగ్ర ర్యాంకింగ్ జాబితాలో ఈ సంస్థకు 46వ స్థానం లభించింది. గతేడాది ఇదే జాబితాలో ఇంజినీరింగ్ వర్గంలో 18వ ర్యాంక్, సమగ్రవర్గం కింద 51వ ర్యాంక్ లభించాయి. అయితే బోధన, అభ్యాసం-వనరులు, పరిశోధన-వృత్తిపరమైన సాధన, గ్రాడ్యుయేట్ల ఉత్తీర్ణత, అవగాహన వంటి ప్రామాణికాలతో నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్‌ఐఆర్‌ఎఫ్) ప్రతీఏటా జాతీయ స్థాయిలో పలు వర్గాల కింద ర్యాంకింగ్ ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఆర్‌వీ రాజకుమార్ మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సృజనాత్మక విద్యా బోధనా విధానాలతో నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక ర్యాంకు మెరుగుపరుచుకున్నా కూడా అభివృద్ధి పథంలో ఒక మెట్టు పైకి ఎక్కినట్లేనని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పటిష్ఠమైన బోధనా వ్యవస్థకు ప్రాధాన్యంతో పాటు ప్రపంచ శ్రేణి సదుపాయాలను కల్పిస్తూ, పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణతో సంస్థ కొనసాగుతున్నట్లు ఆయన వివరించారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Tue, 09 April 2019
https://epaper.sakshi.com/c/38351766